## క్లుప్తంగా

### లక్ష్యాలను నిర్దేశించుకొని చదవాలి



పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. పెర్కిట్ కేజీబీవీ, ఆర్మూర్‌లోని బాలికల పాఠశాల విద్యార్థినులకు ఏఎస్పీ బస్వా రెడ్డి, అడ్వకేట్ నరేందర్ శానిటరి నాప్‌కిన్స్ వెండింగ్ మిషన్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు కలలు కనాలి వాటిని సాధించుకునే వరకు కష్టపడాలన్నారు. జడ్జి నసీమా సుల్తానా, జీఈసీవో భాగ్యలక్ష్మి, ఎస్‌వోలు వినోద, గంగామణి, హెచ్‌ఎం వనజారెడ్డి పాల్గొన్నారు.

### సమయపాలన పాటించాలి

పెర్కిట్(ఆర్మూర్) : వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన పాటించాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో రమేష్ సూచించారు. ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. రమేష్ మాట్లాడుతూ.. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి వివరాలను సరిగ్గా నమోదు చేయాలన్నారు. సిబ్బంది జమున, రాజ గంగు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

### సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నందిపేట్ (ఆర్మూర్) : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. మండలంలోని లక్కంపల్లి గ్రామంలో గ్రామస్తుల సహాయంతో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ సిబ్బందికి సమానమన్నారు. ఎస్సై చిరంజీవి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రెస్టారెంట్ల తనిఖీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెస్టారెంట్, హోటల్‌లను బుధవారం సానిటరి ఎస్సై గజానంద్ తనిఖీలు చేపట్టారు. కిచెన్‌లో పరిశుభ్రత లేక పోవడంతోపాటు, ప్లాస్టిక్ వాడుతున్న దుకాణలపై దాడులు చేసి జరిమానా విధించారు. అధికారులు పూర్ణమౌళి, అర్జున్, రమేష్, రవి, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### కఠిన చర్యలు తీసుకోవాలి

రుద్రూర్: కోటగిరిలో ధాన్యం బోనస్ డబ్బులను పక్కదారి పట్టించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బాన్సువాడ నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. కోటగిరి సింగిల్ విండో వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోగస్ రైతుల పేరుతో సుమారు రూ. 50 లక్షల వరకు అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్, రాములు, ఆనంద్, సలీం, సాయిబాబు, నజీర్, నరసయ్య, శివరాజు, హన్మాండ్లు, వాజిద్ పాల్గొన్నారు

### గ్రంథాలయ అభివృద్ధికి కృషి



నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామీణ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి అన్నారు. గ్రామంలోని లైబ్రరీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని సౌకర్యాలను పరిశీలించారు. గ్రంథాలయాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, నర్సింగ్‌రావ్, మూసా, ప్రవీన్ ఉన్నారు.

### రుద్రూర్‌లో బీఆర్‌ఎస్ నేత అంత్యక్రియలు



బోధన్/ రుద్రూర్: బీఆర్‌ఎస్ యువ నాయకుడు ప్రీతం దేశాయ్ మంగళవారం మధ్యాహ్నం గుండెపోటు హఠన్మరణం చెందిన విషయం తెలిసిందే. బుధవారం ప్రీతం దేశాయ్ తండ్రి వీఆర్‌దేశాయ్ స్వగ్రామమైన రుద్రూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అంత్యక్రియలకు హాజరయ్యారు. వీఆర్‌దేశాయ్ దంపతులను ఓదార్చారు.

# పల్లె దవాఖానా ప్రారంభమెప్పుడో?

- అర్నెళ్ల క్రితమే పూర్తయిన భవనం పనులు
- పట్టించుకోని అధికారులు



సోన్‌పేట్‌లోని పల్లె దవాఖానా భవనం

బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో రూ. 20లక్షల నిధులతో చేపట్టిన పల్లె దవాఖానా భవనం ప్రారంభమెప్పుడో అంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని హెల్త్ సబ్‌సెంటర్‌లను పల్లెదవాఖానాలు మార్చుతూ భవన నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేశారు. కొన్ని గ్రామాల్లో పల్లె దవాఖానా పనులు వేగంగా పూర్తి చేసి ప్రారంభించారు. మరి కొన్ని గ్రామాల్లో పనులు ఆగుతూ.. సాగుతూ ఎట్టకేలకు పూర్తయ్యాయి. సోన్‌పేట్‌లో ఆస్పత్రి భవనం పనులు పూర్తయి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసి సంబంధిత అధికారులకు సైతం భవనాన్ని అప్పగించారు. కానీ అధికారులు ఆస్పత్రి భవనం ప్రారంభంపై దృష్టిసారించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### అమాత్యుని రాక కోసమేనా..

జిల్లాలోని ఆరు గ్రామాల్లో పల్లె దవాఖానాలను అమాత్యుడి చేతుల మీదుగా చేపట్టాలని ప్రణాళిక చేస్తున్నట్లు తెలిసింది. ఈక్రమంలో సోన్‌పేట్ పల్లె దవాఖానా ప్రారంభోత్సవం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరా రాజనర్సింహ చేత నిర్వహించనున్నట్లు సమాచారం. కానీ ప్రజలకు అత్యవసరమైన వైద్యసేవల విషయంలో కూడ అమాత్యుడి వచ్చేవరకు ప్రారంభించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే పల్లె దవాఖానాను ప్రారంభించాలని ప్రజలకు వేడుకుంటున్నారు.

### త్వరలోనే ప్రారంభిస్తాం..

సోన్‌పేట్ గ్రామంలో నిర్మించి పూర్తిచేసిన పల్లె దవాఖానాను త్వరలోనే ప్రారంభిస్తాం. జిల్లాలో మరో ఐదు పల్లె దవాఖానా భవనాలు పూర్తయి ఉన్నాయి. అన్నింటిని ఒకేసారి ప్రారంభించాలని ఉన్నత అధికారులు ప్రణాళిక చేస్తున్నారు.

–రాకేశ్, వైద్యాధికారి, పోచంపాడ్

## రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఆర్మూర్‌లో రేషన్ బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



అంకాపూర్ గ్రామంలో.. మార్క్‌ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి



సత్యనారాయణపురంలో రేషన్ షాపు రికార్డులను పరిశీలిస్తున్న, సబ్ కలెక్టర్ వికాస్ మహతో

ఆర్మూర్ : పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్‌లోని పలు చౌకదుకాణాల్లో బుధవారం ఆయన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ యోజనలో భాగంగా రాష్ట్రంలో బియ్యం పంపిణీలో మోదీ ప్రభుత్వం కిలో బియ్యంకు రూ. 40 ఇవ్వగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 10 మాత్రమే ఇస్తుందన్నారు. ఈ బియ్యాన్ని ఎవరు విక్రయించవద్దన్నారు. ఆర్డీవో రాజాగౌడ్, బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**అంకాపూర్ గ్రామంలో..**

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఆర్మూర్ ఆర్‌ఐ దశరథ్, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు, జీపీ కార్యదర్శి హారిక, నాయకులు పాల్గొన్నారు.

**రేషన్ దుకాణం తనిఖీ..**

వర్ని: మండలంలోని సత్యనారాయణపురంలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. రేషన్ కార్డులకు సరిపడా బియ్యాన్ని నిల్వ ఉంచుకోవాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడరాదని సూచించారు. బియ్యం పంపిణీలో అక్రమాలు జరిగితే డీలర్ షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పురోగతిని పరిశీలించారు.

## ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలి



ఆలూర్‌లో మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆలూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మండల పరిషత్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటుతో ఆలూర్ మండల పరిధిలోని తొమ్మిది గ్రామాలకు పరిపాలన సులభతరం అవుతుందన్నారు. అలాగే మహిళ సంఘాల ద్వారా రుణాలు అందజేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్, ఎంపీడీవోలు గంగాధర్, సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, తహసీల్దార్ రమేష్, ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి, నాయకులు ముక్కెర విజయ్, కొత్తూరు గంగాధర్, శ్రీకాంత్, యాదగిరి, ప్రమోద్, వైస్ మల్లా రెడ్డి, నవనీత్, భాస్కర్, మహేష్, శ్రీనివాస్, హరీష్, బార్ల ముత్యం, శివ పాల్గొన్నారు.

**వన్నెల్ గ్రామంలో..**

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వన్నెల్‌లో కోపరేటివ్ బ్యాంక్ భవనాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే కుద్వాన్‌పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాంను ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డీ సీసీబీ చైర్మన్ కుంట రమేశ్ రెడ్డి, కుద్వాన్‌పూర్ సహకార సంఘ చైర్మన్ కార్తీక్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



వెంచిర్యాల్‌లో పాదయాత్ర చేస్తున్న సునీల్‌రెడ్డి, పార్టీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు– జై భీమ్– జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేశారు. గాంధీ, అంబేడ్కర్ లాంటి మహనీయుల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్న ఇతర పార్టీల మాటలను తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ బాదావత్ తారచంద్‌నాయక్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నికాల్‌పూర్‌లో..



నందిపేట మండలం సిద్ధాపూర్ గ్రామంలో..





కల్లెడి గ్రామంలో..



ఆర్మూర్ పట్టణంలో..



బడాభీమ్‌గల్‌లో..



చౌట్‌పల్లిలో..

## సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి





ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు.. కిసాన్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షుడు బాలు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రిభాస్కర్, నాయకులు ఆకుల శీను, పాన్ శీను, విజయ్‌ఆనంద్, రాజేశ్వర్, తిరుపతి నాయక్, నర్సారెడ్డి కలిగోట ప్రశాంత్ పాల్గొన్నారు.

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను కొనియాడారు. వెంకటేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, ఇమ్రాన్ చాట్ల నరేశ్, రాజాలింగం పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కౌండిన్య యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుర్ర నరేష్‌గౌడ్, పెద్ది శంకర్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, ఆరెల్లి నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు





సాటాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు.. కొడిచర్లలో..

రుద్రూర్/రెంజల్/నవీపేట: రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని ఏఎంసీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సూచించారు. పలు గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సమాచారం..

### నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నందిపేట్ (ఆర్మూర్): మాక్లూరు మండలం గొట్టిముక్కల విద్యుత్ ఉపకేంద్రంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడీఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 01.00 గంట వరకు నిర్వహించే ఈ వేదికలో నంది పేట్, మాక్లూర్ మండల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే విన్నవించాలన్నారు.

**రేపు కమ్మర్‌పల్లిలో..**

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

**సమస్యలు ఉంటే సంప్రదించాలి**

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ పట్ల సమస్యలు ఉంటే బల్దియా అధికారులను సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుధ్య సమస్యలకు 77640 28429, నీటి సరఫరా సమస్యకు 96426 25386, వీధి దీపాల నిర్వహణకు 96426 25386, 8328661191ను సంప్రదించాలన్నారు. చార్జీల విషయమై 94408 29232, 94402 66800 సంప్రదించాలన్నారు.

## ఆధ్యాత్మికం..

### ఘనంగా చౌడేశ్వరీ ఆలయ వార్షికోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): కోటార్మూర్ చౌడేశ్వరి మాత ఆలయ వార్షికోత్సవాలను బుధవారం దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నాయకులు ఏలేటి రవికాంత్ రెడ్డి, భూపేందర్, బెన్కి గంగామోహన్, జిమ్మి రవి, కొంతం మురళి, శాల ప్రసాద్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**మాలధారణ పవిత్రమైనది**



నవీపేట: దైవ చింతనలో భాగంగా ధరిస్తున్న మాలాధారణ పవిత్రమైనదని అఖిల భారత హనుమాన్ సేవా సమితి(విజయవాడ) పీఠాధిపతి దుర్గా ప్రసాద్ స్వామీజీ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన పలు ప్రవచనాలు చేశారు. స్వాములు నాగేష్, ఉపేందర్‌రెడ్డి, నవీపేట హనుమాన్ సేవా సమితి ప్రతినిధులు దేవేందర్, నవీన్‌రాజ్, పిల్లి శ్రీకాంత్, లక్ష్మిపతి, సంతోష్, సాయి, సురేష్, మురళి, మోహన్ పాల్గొన్నారు.

**వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు**



మాక్లూర్: మండలంలోని గుంజ్లి గ్రామ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక యజ్ఞం, పూజలు నిర్వహించారు. అలాగే భజన కార్యక్రమాలు జరిగాయి.

**కల్లూర్‌లో మండల భిక్ష**

రుద్రూర్: పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో హన్మాన్ మాలధారణ స్వాములకు బుధవారం మండల భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.

## సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 వీర ధీర శూరన్ పార్ట్-2(తెలుగు)-9.45, 1.05, 7.30, 10.50, కోర్ట్(తెలుగు)-4.25
- స్క్రీన్-2 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.25, రాబిన్‌హుడ్(తెలుగు)-1.10, 4.20, 7.30,10.40
- స్క్రీన్-3 ఎల్-2 ఎంపురాన్-10.00, 4.20, 10.40, మ్యాడ్ స్క్వేర్-1.35, 7.55
- స్క్రీన్-4 రాబిన్‌హుడ్(తెలుగు)-10.00, కోర్ట్-1.10 మ్యాడ్ స్క్వేర్-4.15, 10.35



### మాంసం ధరలు(రూ..)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 140 |
| | | లైవ్ | 90 |
| స్కిన్‌లెస్ | 160 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 90,800 | వెండి(కిలో) | 1,04,000 |
| 22 క్యారెట్స్ | 83,805 | | |

– నిజామాబాద్ బిజినెస్

## సంక్షిప్తం

### కమ్యూనిటీ హాల్ ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్ నగర్ హనుమాన్ టెంపుల్ కమ్యూనిటీ హాల్‌ను బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్ కు మార్ రెడ్డి, ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సా యిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగగౌడ్, సంగీత శ్రీనివాస్, రవి, రవికాంత్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమం సందర్శన



బోధన్: సాలూర మండలంలోని జాడిజమాల్‌పూర్ గ్రామంలోగల వృద్ధాశ్రమాన్ని బుధవారం బోధన్‌కు చెందిన పారాలీగల్ వలంటీర్ల బృందం సందర్శించింది. ఆశ్రమంలో వృద్ధులను కలిసి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పీఎల్‌వీలు పద్మాసింగ్, సుజాత, రమణలు ఉన్నారు.

### బాధ్యతల స్వీకరణ



బోధన్: బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్న చీల శంకర్ బుధవారం ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్య దామోదర్‌కు ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం రావడంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి చైర్మన్‌గా వైస్ చైర్మన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

### రెంజల్ ఎస్సైగా చంద్రమోహన్



రెంజల్(బోధన్): రెంజల్ ఎస్సైగా చంద్రమోహన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన సాయన్న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న చంద్రమోహన్ రెంజల్‌కు వచ్చారు.

### కాలనీ పేరుకు అనుమతి ఇవ్వండి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఆచన్‌పల్లి, పెగడాపల్లి రోడ్డులో ఏర్పాటైన కాలనీకి అయోధ్య కాలనీ పేరున బోర్డు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కాలనీ కమిటీ అధ్యక్షుడు సంగం శ్రీనివాస్ కోరారు. ఈమేరకు కాలనీవాసులతో కలిసి ఆయన బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారికి, మున్సిపల్‌కమిషనర్ వెంకట నారాయణకు వినతిపత్రం అందజేశారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వర్ని: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని ఒక ప్రయివేటు పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ అంశాలను వివరించారు. ఎస్సై మహేష్, హెచ్‌ఎం నవీన్, కరస్పాండెంట్ సత్తిబాబు పాల్గొన్నారు.

### వేల్పూర్‌లో క్రైస్తవుల ర్యాలీ

వేల్పూర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పదంగా మరణించిన నేపథ్యంలో బుధవారం వేల్పూర్ మండల కేంద్రంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ మృతికి పాస్టర్లు సంతాపం ప్రకటించారు. వేల్పూర్, భీమ్‌గల్, మోర్తాడ్ మండలాల పాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.